
# ప్రజా సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట

■ మనోహరాబాద్, కాళ్లకల్‌లో జోరుగా ఇంటింటి ప్రచారం



మనోహరాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్

మనోహరాబాద్, నవంబర్ 14 : ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని, అనేక పథకాలను ప్రవేశపెట్టి సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని జడ్పీ చైర్ పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్, కాళ్లకల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని, కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడో సారి హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. కళాకారుల ఆటపాటలతో, బీఆర్ఎస్ ప్రచార రథం కదలగా వృద్ధులు, గ్రామస్తులు, నాయకులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాల కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, ఎంపీపీ పురం నవనీతా రవి ముదిరాజ్, సీఎం కేసీఆర్ సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి,ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, నాయకులు నాగిరెడ్డి, ర్యాకల కృష్ణాగౌడ్, భిక్షపతి, నరేందర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, సాయిరాంగౌడ్, మహిపాల్, జావీద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో సీఎం కేసీఆర్ గెలవాలని పూజలు

మనోహరాబాద్, నవంబర్ 14 : సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలుపొంది, మూడో సారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాలని ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి రామాయిపల్లిలోని నెల్లూరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ వెంకటేశ్ ముదిరాజ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రతన్‌లాల్, నాయకులు మల్లేశ్, కృష్ణ, స్వామి, సాయి, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



రామాయిపల్లిలో పూజలు చేస్తున్న మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి





కర్నాల్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీరెడ్డి, హాజరైన ప్రజలు

# పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

**చేగుంట మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీరెడ్డి ప్రచారం**

చేగుంట, నవంబర్14 : చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలోదుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థికొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ ఫరూక్‌హుస్సేన్, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీరెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. చేగుంట మండలపరిధిలోని కర్నాల్‌పల్లిలో మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. పేదల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని గతంలో ఏ ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని, రైతు బంధు ఇచ్చి రైతులకు మేలు చేశారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యాగారి రాజిరెడ్డి, వెంకట నర్సింహరెడ్డి, రజనక్ ప్రవీణ్ కుమార్, నాయిని రాజ్‌గోపాల్, వెంకట్‌రెడ్డి, బుడ్డ భాగ్యరాజ్, అయిత పరంజ్యోతి, వంటరి కొండల్‌రెడ్డి, నారాయణరెడ్డి, పట్నం తానీషా, సర్పంచ్ గణపురం సంతోష్ కుమార్, నాయకులు యెర్వ బాల్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు వంటరి అశోక్ రెడ్డి,కానుగంటి లచ్చయ్య, మహిపాల్ రెడ్డి, బాల్‌శివ, చింతాకుల శేఖర్, యూత్ నాయకులు లోకేశ్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



ప్రచారంలో బోనాలతో పృథ్వీరెడ్డికి బొటుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

**తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘువేందర్ గౌడ్**



హైదర్‌గూడలో ఇంటింటా ప్రచారం చేస్తున్న చైర్మన్ రాఘువేందర్ గౌడ్

తూప్రాన్, నవంబర్ 14 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ ప్రాతినిథ్యం వహించడం వల్లే మన గజ్వేల్‌తో పాటు నియోజకవర్గంలో భాగమైన తూ ప్రాన్ ఘననీయంగా అభివృద్ధి చెందిందన్నారు. నాటి తూప్రాన్‌కు నేటి తూప్రాన్‌కు పోలికే లేదన్నారు. అభివృద్ధిలో తూప్రాన్ పట్టణం ఇరవై ఏండ్ల ముందుకు దూసుకెళ్లిందన్నారు. మంగళవారం తూ ప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హైదర్ గూడాలో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తూప్రాన్ మున్సిపల్ లోని 13వ వార్డులో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సతీశ్‌చారి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, మహిళా నాయకురాలు రమ్య, పల్లె చంద్రారెడ్డి, కమ్మరి శ్రీధర్, వార్డు అధ్యక్షుడు గంగాధర్ వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లికి చెందిన 30 మంది బీజేపీ కార్యకర్తలు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘువేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## చిన్నారులకు హక్కులపై అవగాహన కల్పించాలి

**నర్సాపూర్ మున్సిప్ కోర్టు జడ్జి అనిత**



చిన్నారులతో నర్సాపూర్ మున్సిప్ కోర్టు జడ్జి అనిత

శివ్వంపేట, నవంబర్ 14 : బాలబాలికలకు భారత రాజ్యాంగం అనేక హక్కులు కల్పించిందని నర్సాపూర్ మున్సిఫ్‌కోర్టు జడ్జి అనిత అన్నారు. మంగళవారం జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ సౌజన్యంతో మండల లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలం మగ్దుంపూర్ పంచాయతీ పరిధిలోని బేతని సంరక్షణాలయంలోని అనాథ చిన్నారులతో నర్సాపూర్ మున్సిఫ్‌కోర్టు జడ్జి అనిత బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.చిన్నారులను తల్లిదండ్రులు గొప్ప స్థాయికి ఎదిగేవిధంగా ప్రోత్సహించాలన్నారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా ఆశ్రమానికి జడ్జి అనిత రూ. 5వేలు, లీగల్ సర్వీస్ న్యాయవాది బి.స్వరూపరాణి పండ్లు, కె. అరుణ రూ. 3వేల విరాళం అందజేశారు. లీగల్ సర్వీస్ న్యాయవాది బి.స్వరూపరాణి, ఫాదర్ సజ్జి, సిస్టర్ కార్‌మాల్, సీనియర్ అసిస్టెంట్ టి.వెంకటేశ్వర్లు, స్టెనో కె.అరుణ, లీగల్ సర్వీస్ టి. ఆంజనేయులు, నర్సాపూర్, శివ్వంపేట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**చేగుంటలో..**

చేగుంట, నవంబర్ 14: బాలల దినోత్సవం సందర్భంగా మండలకేంద్రమైన చేగుంటలోని పలు పాఠశాలలోవిద్యార్థులు బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు.మండల పరిధిలోని వల్లభాపూర్ పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, చేగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మెతుకు పరమేశ్వర్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

శివ్వంపేట, నవంబర్ 14 : శివ్వంపేట మండలం లచ్చిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఉప్పరి నర్సింహులు కుటుంబానికి మంగళవారం జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా ఆర్థిక సాయం అందజేశారు. రూ. 10వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఉపసర్పంచ్ రాంరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పరి శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు వడ్ల కుమార్, మహిపాల్, మల్లారెడ్డి, కృష్ణ, మల్లేశ్, యాదగిరి పాల్గొన్నారు.